RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 479 బుధవారం 02 జులై 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana




## సంక్షేమానికి ఎదురుచూపులు

### నిధుల కొరత, పాలకమండలి లేమి

### బ్రాహ్మణ సంక్షేమమే లక్ష్యంగా పరిషత్ ఆవిర్భావం

### పథకాల అమలులో జాప్యం...లబ్ధిదారుల ఆందోళన

### భవిష్యత్ కార్యాచరణ అవశ్యకత

> బ్రాహ్మణ సామాజికవర్గ విశ్వాసం చూరగొనాలంటే ప్రభుత్వం పరిషత్ కార్యకలాపాలను మరింత వేగంగా, మెరుగైన నిర్వహణకు చర్యలు తీసుకోవాలని బ్రాహ్మణ సామాజిక సంఘాలు, లబ్ధిదారులు విజ్ఞప్తి చేశారు. విదేశీ విద్యాపథకం, బెస్ట్ పథకాల లబ్ధిదారుల్లో నెలకొన్న ఆందోళన గమనించి వెంటనే నిధుల మంజూరు చేయాలని కోరారు. అలాగే కొత్త పాలకమండలి ఏర్పాటుతో పాటు ఆశించిన స్థాయిలో నిధులు, సంక్షేమ పథకాల అమలు కోసం కొత్త దరఖాస్తులు ఆహ్వానించాలని కోరారు.ప్రభుత్వం మారిన తర్వాత పాలకమండలి రద్దు అయింది. దీంతో పరిషత్ కార్యకలాపాల నిర్వహణ సందేహాస్పదంగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి. బడ్జెట్ కేటాయింపులు అరకొరగా ఉండటంతో కొత్త దరఖాస్తులను ఆహ్వానించలేని పరిస్థితి నెలకొన్నది.

**హైదరాబాద్, జూలై 1,** తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరి షత్‌ను కష్టాలు వెంటాడుతున్నాయి. పాలకమండలి రద్దు, పథకాల అమలులో ఆల స్యంతో పేద బ్రాహ్మణులకు సంక్షేమ పథకాలు అందడం లేదు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు మొదలయ్యాయి. దానిలో భాగంగానే అప్పటి ప్రభుత్వం 2017 జనవరి 28న పేద బ్రాహ్మణులను ఆర్థికంగా ఆదుకునేందుకు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను ప్రారంభించింది.పరిషత్ ద్వారా పథకాల అమలు, నిర్వహణకు రూ.100కోట్లు కేటాయించింది. రాష్ట్రంలోని బ్రాహ్మణుల అభ్యున్నతికి బలమైన ఆర్థిక మద్దతు ఇవ్వాలనే సదుద్దేశంతో దాదాపు 17పథకాలకు రూపకల్పన చేశా రు. అందులో బ్రాహ్మణ సమాజానికి చెం దిన వారికి వ్యాపార అవకాశాలను కల్పించడానికి బెస్ట్(తెలంగాణ బ్రాహ్మణ వ్యవ స్థాపకత పథకం-బ్రాహ్మిణ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ స్కీమ్ ఇన్ తెలంగాణ) పథకాన్ని ప్రారంభించింది.ఈ పథకం కింద రా ష్ట్రంలోని యువ వ్యవస్థాపకులు స్వయం ఉపాధితో ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది. 'వివేకానంద' పేరుతో విదేశీ విద్యా పథకం,

మిగతా 2లో

# అది హైకమాండ్ పరిధిలోని అంశం

**అనవసరంగా సమస్యలను సృష్టించొద్దని నేతలకు హితవు**

**కర్ణాటక సీఎం మార్పుపై కాంగ్రెస్ చీఫ్ ఖర్గే**



కర్ణాటకలో సీఎం మార్పుపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. అది పార్టీ హైకమాండ్ పరిధిలోని అంశమని ఆయన స్పష్టం చేశారు. సీఎం పదవి అంశాన్ని హైకమాండ్‌కే వదిలేశామని, ఆ విషయంలో నిర్ణయం తీసుకునే హక్కు పార్టీ అధిష్టానానికి మాత్రమే ఉంటుందని ఖర్గే తేల్చి చెప్పారు.

2

### దేశవ్యాప్తంగా 7 రోజుల పాటు

# వానలే వానలు

**ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, కర్ణాటక రాష్ట్రాలకు భారీ వర్ష సూచన**

**జులైలో సాధరణ కంటే ఎక్కువ వర్షాలు: ఐఎండీ**

దేశ వ్యాప్తంగా రానున్న 6-7 రోజులు పాటు భారీ వర్షాలు కురుస్తాయని, అప్రమత్తంగా ఉండాలని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, కర్ణాటక రాష్ట్రాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు పేర్కొంది. ఈ సమయంలో వాయువ్య, మధ్య, తూర్పు భారత్?లోని అనేక ప్రాంతాల్లో రుతుపవనాలు చురుగ్గా ఉంటాయని తెలిపింది.



2



## ఆర్థిక ముఖచిత్రానికే జీఎస్టీ కొత్త రూపు

**మైలురాయిలాంటి సంస్కరణ అంటున్న ప్రధాని మోదీ**

**కాదు ఆర్థిక అన్యాయానికి, కార్పొరేట్ మిత్రపక్షానికి క్రూరమైన సాధనం**

**పేదలను శిక్షించడానికే జీఎస్టీ : రాహుల్ గాంధీ**

2

### సిగాచి ప్రమాదంపై

# విచారణకు కమిటీ



**మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం**

**36 మంది చనిపోయారు**

**మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు తక్షణ సాయం ప్రకటించిన సీఎం రేవంత్**

సంగారెడ్డి: పాశమైలారం ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని సీఎం రేవంత్? రెడ్డి హామీ ఇచ్చారు. కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి పరిహారం ఇప్పించాలని ఆదేశించారు. క్షతగాత్రులకు ఉచితంగా వైద్య చికిత్స అందిస్తామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మృతులు, క్షతగాత్రుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. బాధితుల పిల్లలను చదివించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టంగా చెప్పారు. సంగారెడ్డి జిల్లాలోని సిగాచీ పరిశ్రమ ప్రమాద స్థలాన్ని సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ ప్రమాదంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై విచారణకు అధికారులతో కమిటీ వేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. కమిటీ నివేదిక మేరకు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణకు స్పష్టమైన వ్యవస్థ తీసుకొస్తామని వెల్లడించారు. ఇలాంటివి జరగకుండా పరిశ్రమలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిశ్రమల్లో తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఖర్చుతో మృతదేహాలను స్వస్థలాలకు

మిగతా 2లో

### 2015లో వాళ్లు చేసిన సంతకాలే

# తెలంగాణకు మారణశాసనం

**తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదు**

**299 టీఎంసీలు చాలని కేసీఆర్, హరీష్‌రావు సంతకాలు**

**సీఎం రేవంత్ రెడ్డి**




మన హక్కులు కాపాడుకోవాలంటే కేంద్రంపై నిరంతరం పోరాటం చేయాలి. నీటి కేటాయింపుల గురించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు. ఏపీ నుంచి కేంద్రంలో ఉన్న మంత్రులు రోజూ దిల్లీలో ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ నుంచి ఉన్న కేంద్రమంత్రులు మాత్రం ఎలాంటి ప్రయత్నం చేయట్లేదు. చావుబతుకుల్లో ఉన్న బీఆర్ఎస్‌ను బతికించాలని బీజేపీ నేతలు చూస్తున్నారు. 3 వేల టీఎంసీల మిగులు జలాలున్నాయనే రాచపుండును పెట్టిందే కేసీఆర్. పోలవరం-బనకచర్లను కేంద్రం తిప్పి పంపటం తాత్కాలికమే. పునఃపరిశీలన తర్వాతైనా బనకచర్ల ప్రాజెక్టు మళ్లీ తెరమీదకు వస్తుంది. మోదీ మనుగడ చంద్రబాబు మీద ఆధారపడి ఉంది. సీఎం చంద్రబాబు మనుగడ గోదావరి జలాల మీద ఆధారపడి ఉంది." – రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

2

# రైతుబజార్ లేక కష్టాలు

### దళారుల బారిన పడుతున్న అన్నదాతలు

### రోడ్లపై మార్కెట్లతో ప్రజలకు ఇక్కట్లు

### సదుపాయాల లేమి... పురపాలక సంఘాల నిర్లక్ష్యం

**హైదరాబాద్, జూలై 1:** ఘట్‌కేసర్ పట్టణంలో రైతుబజార్ లేకపోవడంతో రైతులు, చిరువ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతుబజార్ ఏర్పాటుకు స్థలసేకరణ జరిగినా, నిర్మాణం మాత్రం కార్యరూపం దాల్చలేదు. దీంతో ఇక్కడి రైతులు పండించిన కూరగాయలను ఉప్పల్ మార్కెట్‌కు తరలించాల్సి వస్తోంది. రైతుబజార్ ఉంటే దళారుల ప్రమేయం లేకుండా రైతులు నేరుగా తమ కూరగాయలను అమ్ముకునే అవకాశం ఉండేది.

**అస్తవ్యస్తమైన అమ్మకాలు: రోడ్లపై మార్కెట్లతో ప్రజలకు ఇక్కట్లు**


పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారికి ఇరువైపులా అక్కడక్కడా కూరగాయల దుకాణాలున్నా,



చిరువ్యాపారులు మాత్రం కాలనీలలోని రోడ్ల పక్కనే సంతలు ఏర్పాటు చేసుకుని వారానికోసారి అమ్ముకుంటున్నారు. ఘట్‌కేసర్ అంబేద్కర్ కాలనీ ఎదురుగా ఎదులాబాద్ రోడ్డులో ప్రతి శుక్రవారం, బుధవారం ఈడబ్ల్యూఎస్ కాలనీలో, గురువారం ఎన్ఎఫ్‌సి

మిగతా 2లో

# తెరుచుకున్న బాబ్లీ గేట్లు



2

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు.. తెరుచుకున్న బాబ్లీ గేట్లు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ధర్మాబాద్ తాలుకాలో గల బాబ్లీ ప్రాజెక్టు గేట్లను మంగళవారం అధికారులు తెరిచారు.

## ప్రమాదంపై విచారణకు కమిటీ

తరలిస్తామని చెప్పారు. ఈ ప్రమాదంపై కారణాలు ఇప్పుడే చెప్పలేమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రమాద ఘటనపై నిపుణుల కమిటీతో దర్యాప్తు చేయిస్తున్నామని వివరించారు. మృతుల కుటుంబాలకు రూ.లక్ష, క్షతగాత్రులకు రూ.50 వేల తక్షణ సాయం ప్రకటించామన్నారు. ప్రమాదం జరిగినప్పుడు పరిశ్రమలో 143 మంది ఉన్నారని చెప్పారు. ఇప్పటివరకు 36 మంది కార్మికులు చనిపోయారని, 58 మంది కార్మికులు అధికారులతో టచ్‌లోకి వచ్చారని తెలిపారు. "ఏది ఏమైనా ఈ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తోంది. దీనికి సంబంధించి చనిపోయిన కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇప్పించాలి కంపెనీ వాళ్లతో మాట్లాడి, అలాగే ప్రభుత్వం, కంపెనీ నుంచి రూ.కోటి పరిహారం ఇవ్వాలని ఆదేశించాను. ఆదేశాల ప్రకారం మంత్రులు కంపెనీ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం వైపు నుంచి సహకారం తీసుకొని పరిహారం అందించడం జరుగుతోంది. అదే విధంగా తీవ్రంగా గాయాలైన వారికి పని చేయలేని పరిస్థితి ఉన్న వారికి రూ.10 లక్షలు పరిహారం ఇవ్వాలని, అదేవిధంగా కొంతమొత్తంలో దెబ్బలు తగిలి పని చేయలేని పరిస్థితిలో ఉన్న వారికి రూ.5 లక్షలు ఇవ్వాలి. క్షతగాత్రులకు పరిశ్రమ యజమానులు, ప్రభుత్వం కలిసి చర్యలు తీసుకుంటాయి." – రేవంత్? రెడ్డి, ముఖ్యమంత్రికొందరు కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నారని భావిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రమాదం జరిగిన తర్వాత కొందరు వెళ్లిపోయారని భావిస్తున్నామని వెల్లడించారు. తీవ్రంగా గాయపడి పని చేసుకోలేని వారికి రూ.10 లక్షల పరిహారం, గాయపడి చికిత్స తర్వాత పని చేసుకోగలిగిన వారికి రూ.5 లక్షల పరిహారం చెల్లించనున్నామన్నారు. క్షతగాత్రులకు చికిత్స ఖర్చును కంపెనీ, ప్రభుత్వం భరిస్తామని స్పష్టం చేశారు. బాధితుల పిల్లల చదువు బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. బాధితుల పిల్లలను గురుకుల పాఠశాలల్లో చేర్పిస్తామని మాటిచ్చారు. సోమవారం ఉదయం నుంచి మంత్రులు రాజనర్సింహ, వివేక్ ఘటనా స్థలాన్ని పర్యవేక్షిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అత్యంత విషాదకరమైన ఘటన సోమవారం జరిగిందన్నారు. ఉమ్మడి ఏపీ, రాష్ట్ర చరిత్రలో ఇంతటి ప్రమాదం ఎప్పుడూ జరగలేదని పేర్కొన్నారు. బిహార్?, ఒడిశా, మధ్యప్రదేశ్?, ఏపీ కార్మికులు ఉన్నారని, ఇప్పటి వరకు 36 మంది మరణించారని వివరించారు. ఇంకా కొందరు కార్మికుల ఆచూకీ తెలియడం లేదన్నారు. శిథిలాల కింద ఎవరైనా ఉన్నారా అనేది తెలుసుకుంటున్నామని చెప్పారు.

## సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు..

## తెరుచుకున్న బాబ్లీ గేట్లు

**బాసర/మోర్తాడ్** : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ధర్మాబాద్ తాలుకాలో గల బాబ్లీ ప్రాజెక్టు గేట్లను మంగళవారం అధికారులు తెరిచారు. కేంద్ర జలవనరుల సంఘం ఆధ్వర్యంలో మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల అధికారులు 14 గేట్లను ఉదయం 11 గంటలకు తెరిచారు. ప్రస్తుతం 1064 అడుగుల వద్ద 15.880 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. బాబ్లీ గేట్లు తెరుచుకోవడంతో రైతులు, మత్స్యకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆశలు, ఆటంకాలు

'శ్రీ రామానుజ' పేరుతో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం, 'వేదహిత' పేరుతో వేద పాఠశాలలకు, వేద విద్యార్థులకు ఆర్థిక సాయం, ప్రతీ నెల వేద శాస్త్ర పండితులకు గౌరవ వేతనం, ఔత్సాహిక పారిశ్రామిక, వ్యాపారవేత్తలకు ఆర్థిక ప్రోత్సాహం, బ్రాహ్మణ యువతకు పోటీ పరీక్షల శిక్షణ వంటి పథకాలను పొందుపరిచారు. 2023 మే 31న బ్రాహ్మణుల సంక్షేమం కోసం అప్పటి ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపనపల్లిలో రూ.12 కోట్లతో 10 ఎకరాల విస్తీర్ణంలో విప్రహిత పేరుతో బ్రాహ్మణసదన్ నిర్మించింది. ఈ విప్రహిత బ్రాహ్మణసదన్ వినియోగంలోకి వచ్చింది.

ఎదురుచూపులు..

రూ.5 లక్షలు అంతకంటే తక్కువ ఆదాయం ఉన్న బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన విద్యార్థులు విదేశాల్లో చదువుకోవాలనుకుంటే రూ. 20లక్షల ఆర్థిక సాయం అందజేస్తారు. కుటీర పరిశ్రమల ఏర్పాటుకు, స్వయం ఉపాధి వ్యాపారాలకు సబ్సిడీతో కూడిన బెస్ట్ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తారు. 2023 ఆగస్టు నుంచి బ్రాహ్మణ పరిషత్ ద్వారా స్కీంల నిర్వహణ అనుకున్నంత లేదని, బ్రాహ్మణ పరిషత్ ద్వారా ఉపా ధి, స్కాలర్‌షిప్‌లు, ఆర్థిక సాయం పొందుదామనుకుంటున్న లబ్ధిదారులు తమ అసంతృప్తిని వ్య క్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బెస్ట్, విదేశీ విద్య పథకాలకు 2024–25 బడ్జెట్‌లో రూ.50 కోట్లు కేటాయిస్తే దీనిలో 2025 మార్చిలో రూ. 25 కోట్లు విడుదలయ్యాయి. అయితే విదేశీ పథ కం లబ్ధిదారులకు అందజేసేందుకు రూ.12.50 కోట్లు ఆర్థిక శాఖ క్లియరెన్స్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. లబ్ధిదారుల ఖాతాలో జమచేయకపోవడంతో వారు ఆందోళనలో ఉన్నారు. ఇప్పటివరకూ 788 మంది లబ్ధిపొందగా వీరిలో 350 సంపూర్ణంగా లబ్ధిపొందారని, దీనికోసం దాదాపు రూ.83 కోట్లు పరిషత్ అందజేసిందని అధికారులు అంటున్నారు. అయితే ఇంకా 288 మంది విద్యార్థులకు పరిషత్ ద్వారా ఆర్థిక సాయం అందుకోవాల్సి ఉందని, నిధులు ఎప్పుడు ఇస్తారని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య అధ్యక్షుడు మోతుకూరి రాము ప్రశ్నించారు.

కొంతకాలంగా కార్యకలాపాలు అంతంత మాత్రంగా ఉన్న బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌లో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్‌ను పరిషత్ వైస్ చైర్‌పర్సన్‌గా నియమించడం, ఆమెకు చెక్‌పవర్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో బ్రాహ్మసంఘాలు హర్షం వ్యక్తంచేశాయి. గతంలో పరిషత్ చైర్మన్‌గా కేవీ రమణాచారి పదవీకాలం పూర్తిచేసున్న తర్వాత.. చైర్మన్ పదవి ఖాళీగానే ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.100 కోట్లు పరిషత్‌కు ప్రభుత్వం కేటాయించింది. మూడు నెలల కాలం గడిచినా దీనిపై అధికారులు స్పష్టత ఇవ్వలేదు. అయితే తాజాగా అందిన సమాచారం మేరకు నేడో రేపో తొలివిడతగా రూ. 25కోట్లు నిధుల మంజూరుకు ప్రభు త్వం సిద్ధమైనట్లు సమాచారం. ఈ మేర కు ఎప్పుడైనా నిధుల విడుదలకు ఉత్తర్వులు వెలువడే అవకాశాలున్నాయని అధికారులు చెప్తున్నారు.

## అది హైకమాండ్ పరిధిలోని అంశం

బెంగళూరు: కర్ణాటకలో సీఎం మార్పుపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. అది పార్టీ హైకమాండ్ పరిధిలోని అంశమని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ హైకమాండ్ ఎలాంటి ఆలోచనతో ఉందో ఎవరూ చెప్పలేరన్నారు. సీఎం పదవి అంశాన్ని హైకమాండ్‌కే వదిలేశామని, ఆ విషయంలో నిర్ణయం తీసుకునే హక్కు పార్టీ అధిష్టానానికి మాత్రమే ఉంటుందని ఖర్గే తేల్చి చెప్పారు. ఈ అంశంలో ఎవరూ అనవసరంగా సమస్యలను సృష్టించే ప్రయత్నం చేయొద్దని పార్టీ నేతలకు ఆయన హితవు పలికారు. సోమవారం బెంగళూరులో విలేకరులు అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. కర్ణాటక కాంగ్రెస్ ఇంఛార్జి రణదీప్ సూర్జేవాలా ఆకస్మికంగా రాష్ట్రంలో ఎందుకు పర్యటిస్తున్నారని ఖర్గేను విలేకరులు ప్రశ్నించగా, రాష్ట్రంలో ఏం జరుగుతోందో తెలుసుకోవడానికే ఆయన ఇక్కడికి వచ్చారన్నారు. కర్ణాటకలోని తాజా రాజకీయ పరిణామాలపై సూర్జేవాలా సమాచారాన్ని సేకరించి హైకమాండ్‌కు నివేదిక అందిస్తారని, దాని ఆధారంగా పార్టీ అధిష్టానం తదుపరి నిర్ణయాలు ఉంటాయని ఖర్గే వెల్లడించారు.

**"రాష్ట్ర వ్యవహారాల్లో హైకమాండ్ జోక్యం సాధారణమే"**

రణదీప్ సూర్జేవాలా ఆకస్మిక పర్యటన గురించి కర్ణాటక హెూం మంత్రి జి.పరమేశ్వరను మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, ఆ పర్యటనకు కారణమేంటో తనకు తెలియదన్నారు. బహుశా రాబోయే జిల్లా పరిషత్, తాలూకా పంచాయతీల ఎన్నికల గురించి పార్టీ నేతలతో చర్చించడానికి సూర్జేవాలా వచ్చి ఉండొచ్చన్నారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాలను సమీక్షించడమే కాంగ్రెస్ హైకమాండ్ పని అన్నారు. పార్టీ నేతల మధ్య విభేదాలు తలెత్తితే హైకమాండ్ పెద్దలు జోక్యం చేసుకొని వ్యవహారాన్ని కొలిక్కి తేవడం అనేది సాధారణ విషయమేనని జి.పరమేశ్వర తెలిపారు.

# దేశవ్యాప్తంగా 7 రోజుల పాటు వానలే వానలు

ఢిల్లీ: దేశ వ్యాప్తంగా రానున్న 6–7 రోజులు పాటు భారీ వర్షాలు కురుస్తాయని, అప్రమత్తంగా ఉండాలని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, కర్ణాటక రాష్ట్రాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు పేర్కొంది. ఈ సమయంలో వాయువ్య, మధ్య, తూర్పు భారత్?లోని అనేక ప్రాంతాల్లో రుతుపవనాలు చురుగ్గా ఉంటాయని తెలిపింది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, హరియాణా, రాజస్థాన్ రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్‌గఢ్, బిహార్, బంగాల్, సిక్కిం జారండ్, ఒడిశా రాష్ట్రాల్లో కొన్ని రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని సూచించింది. కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, గుజరాత్‌లో కొన్ని ప్రాంతాలు సహా ఈశాన్య రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాలకు కూడా వచ్చే వారం రోజుల పాటు వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది.

## రైతుబజార్ లేక కష్టాలు

నగర్‌లో, పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ఎస్ఐజీ కాలనీ రోడ్డు, బైపాస్ సర్వీస్ రోడ్డులో కూరగాయల వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. చుట్టుపక్కల కాలనీల మహిళలు జాతీయ రహదారి వద్దకు వెళ్లడం కంటే తమ కాలనీ సమీపంలో విక్రయిస్తున్న కూరగాయల మార్కెట్లకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు. ధరలు ఎలా ఉన్నా పెద్ద సంఖ్యలో వచ్చి కూరగాయలను కొనుగోలు చేస్తున్నారు. రోడ్ల పక్కనే అమ్మకాలు జరపడం వల్ల రోడ్లు పూర్తిగా జనాలతో నిండిపోయి, వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఎదులాబాద్ రోడ్డులో భారీ వాహనాలు, బస్సులు, లారీలు, ఇతర వాహనాలు వేగంగా ప్రయాణిస్తుంటాయి. కూరగాయలు కొనుగోలులో నిమగ్నమైన మహిళలు, వారి పిల్లలకు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి. సాయంత్రం నుండి రాత్రి 10 గంటల వరకు సాగే ఈ కూరగాయల వ్యాపారాలకు తగిన సదుపాయాలు కూడా లేకపోవడంతో వ్యాపారులు నానా అవస్థలు పడుతున్నారు. కూరగాయల వ్యాపారుల వద్ద ఆయా మున్సిపాలిటీలు కొంత రుసుము వసూలు చేస్తున్నా వారికి ఎలాంటి సౌకర్యం కల్పించకపోవడం అన్యాయమని వాపోతున్నారు. రైతులు, కూరగాయల వ్యాపారులు, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండాలంటే కూరగాయలను ఒకే చోట అమ్ముకునే అవకాశం ఉండే రైతుబజార్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్లనే రైతుబజార్ నిర్మాణంలో ఆలస్యం జరుగుతోందని, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కలెక్టర్ మను చౌదరి, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లయితే రైతుబజార్ నిర్మాణం త్వరలో పూర్తవుతుందని పట్టణ, ఉమ్మడి మండల ప్రజలు చెప్పుకుంటున్నారు. గత జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి వెజ్, నాన్–వెజ్ బజార్ల నిర్మాణాల కోసం ఘట్‌కేసర్, పోచారం మున్సిపల్ ప్రాంతాలలో పలు స్థలాలను పరిశీలించిన విషయం తెలిసిందే. అదే కార్యరూపం దాల్చితే మాత్రం ఈ ప్రాంత రైతులకు, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నది నిజం. ఘట్‌కేసర్‌లో రైతుబజార్ నిర్మాణంపై మీ అభిప్రాయం ఏమిటి స్థానిక ప్రజలకు, రైతులకు ఎలా సహాయపడుతుంది?

## దేశ ఆర్థిక ముఖచిత్రానికే జీఎస్టీ కొత్త రూపు

ఢిల్లీ: భారత ఆర్థిక వ్యవస్థలో వస్తు, సేవల పన్ను(జీఎస్?టీ) మైలురాయి లాంటి సంస్కరణ అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. జీఎస్?టీ 8వ వార్షికోత్సవం సందర్భంగా ఎక్స్‌లో పోస్ట్ చేసిన మోదీ భారత ఆర్థిక ముఖచిత్రానికి వస్తు, సేవల పన్ను కొత్త రూపు ఇచ్చిందని అన్నారు. మరోవైపు 'ఆర్థిక అన్యాయానికి, కార్పొరేట్ మిత్రపక్షానికి క్రూరమైన సాధనం– జీఎస్‌టీ' అని రాహుల్ గాంధీ విమర్శించారు. జీఎస్టీ– చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు భారం తగ్గించి, వ్యాపారం సులభతరం చేసిందని ప్రధాని మోదీ తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధికి జీఎస్?టీ శక్తివంతమైన ఇంజిన్‌లా పనిచేస్తోందని మోదీ కొనియాడారు. భారత మార్కెట్‌ను ఏకీకృతం చేసి రాష్ట్రాలను సమాన భాగస్వామ్యులను చేస్తూ నిజమైన సమాఖ్య వ్యవస్థకు అద్దంపడుతోందని చెప్పారు. జీఎస్‌టీలో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని రాహుల్ గాంధీ ఎక్స్?లో పోస్ట్? చేశారు. 'ఇది కేవలం కొద్ది మందికి మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే పన్ను విధానంగా ఉండాలి. అప్పుడే చిన్న వ్యాపారుల నుంచి రైతుల వరకు ప్రతి భారతీయుడు దేశ అభివృద్ధిలో భాగస్వామిగా ఉండగలడు. మోదీ హయాంలోని జీఎస్?టీ పన్ను సంస్కరణ కాదు. ఇది ఆర్థిక అన్యాయానికి, కార్పొరేట్ మిత్రపక్షానికి ఉపయోగపడే క్రూరమైన సాధనం మాత్రమే. ఇది పేదలను శిక్షించడానికి, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను నాశనం చేయడానికి, రాష్ట్రాలను అణగదొక్కడానికే ఉపయోగపడుతోంది. కేవలం ప్రధాన మంత్రికి మిత్రులైన కొంత మంది బిలియనీర్లకు లాభం చేకూర్చడానికే ఇది రూపొందించబడింది' అని రాహుల్‌గాంధీ ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.

**'గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్ ఎక్కడ?**

'గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్‌అని వాగ్దానం చేశారని, కానీ ఆ స్థానంలో 900 సార్లు సవరించిన ఐదు శ్లాబుల పన్ను విధానం వచ్చింది. కారామెల్ పాప్‌కార్న్ నుంచి క్రీమ్ బన్స్ వరకు అన్ని పన్నుల వలలో చిక్కుకున్నాయి. పన్ను విధానం పెద్ద కార్పొరేట్స్‌కే మేలు చేసింది. ఎందుకంటే వాటిలో ఉన్న లొసుగులను చెప్పగలిగే అకౌంటెంట్స్ వారి దగ్గర ఉంటారు. కానీ, చిన్న వ్యాపారులు, ఎంఎస్‌ఎంఈ, సాధారణ వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. జీఎస్‌టీ పోర్టల్ సైతం ప్రజలను వేధించే అంశంగానే మారింది. ఇక భారత్?లో ఎక్కువ ఉపాధిని కల్పించే ఎంఎస్‌ఎంఈలు ఎక్కువగా నష్టపోతున్నాయి. జీఎస్?టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి 18 లక్షలకు పైగా వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. ఇప్పుడు ప్రజలు టీ నుంచి ఆరోగ్య బీమా వరకు ప్రతిదానిపై జీఎస్‌టీ చెల్లిస్తున్నారు. కానీ కార్పొరేట్ సంస్థలు మాత్రం ఏటా రూ.లక్ష కోట్లకు పైగా పన్ను మినహాయింపులు పొందుతున్నాయి' అని రాహుల్ గాంధీ విమర్శించారు.

**'బీజేపీయేతర రాష్ట్రాలపై పగ'**

పెట్రోల్, డీజిల్‌ను కావాలనే జీఎస్?టీ పరిధిలోకి తేలేదని, దీని వల్ల రైతులు, రవాణా వ్యాపారులు, సాధారణ ప్రజలు నష్టపోతున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాలపై పగతో జీఎస్?టీ బాకీలను ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారు. మోదీ ప్రభుత్వ సమాఖ్య వ్యతిరేక ఎజెండాకు ఇది నిదర్శనమని ఆరోపించారు. జీఎస్?టీని ఓ దూం దృష్టి గల ఆలోచనగా యూపీఏ ప్రభుత్వమే మొదలుపెట్టిందని అన్నారు. దాని లక్ష్యం భారతదేశ మార్కెట్లను ఏకీకృతం చేయడం, పన్నుల వ్యవస్థను సరళీకృతం చేయడమేనని చెప్పారు. కానీ, తగిన విధంగా అమలు చేయక పోవడం, రాజకీయ పక్షపాతం, అధికారం దుర్వినియోగం వల్ల ఈ ఆలోచన వక్రీకరించబడిందని చెప్పారు.

# 2015లో వాళ్లు చేసిన సంతకాలే తెలంగాణకు మారణశాసనం

హైదరాబాద్: తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ నీటి హక్కులు కాపాడటంలో పోరాడుతూనే ఉంటామని పేర్కొన్నారు. నీటిపారుదల శాఖను పదేళ్లపాటు కేసీఆర్, హరీశ్‌రావు చూశారని గుర్తు చేశారు. రాష్ట్ర నీటిహక్కులను వాళ్లు కాపాడతారని అందరూ భావించారని, ఇలా కాపాడతారని భావించినవాళ్లే రాష్ట్రానికి నష్టం చేశారని విమర్శించారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో గోదావరి–బనకచర్లపై ప్రభుత్వం పవర్? పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. కృష్ణా జలాల్లో ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీలు కేటాయించారని అందులో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని 2015లో సంతకం చేశారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 68 శాతం జలాలు ఏపీకి కేటాయిస్తే అభ్యంతరం లేదని సంతకం చేశారని ధ్వజమెత్తారు. ఇలా సంతకాలు చేసి మన హక్కులను ఏపీకి ధారాదత్తం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2015లో కేసీఆర్?, హరీశ్?రావు చేసిన సంతకాలే తెలంగాణకు మారణశాసనంగా మారిందన్నారు. కృష్ణా పరివాహకం ప్రాంతం పరంగా చూస్తే తెలంగాణకే ఎక్కువ నీటి వాటా దక్కాలని సీఎం రేవంత్? పేర్కొన్నారు. కేటాయించిన 299 టీఎంసీలు కూడా వాడుకోలేని పరిస్థితి తెచ్చారని చింతించారు. ప్రాజెక్టులు పూర్తి కాకపోవడంతో 299 టీఎంసీలు వాడుకోలేని పరిస్థితి ఉందన్నారు. ఉమ్మడి ఏపీలో ప్రారంభించిన ప్రాజెక్టులను పదేళ్లపాటు పట్టించుకోలేదని ఆగ్రహించారు. ఏపీ మాత్రం పూర్తి చేసుకున్న ప్రాజెక్టులకు నీటిని తరలించుకుపోతోందని ఆందోళన చెందారు. 'ఉమ్మడి ఏపీలో రూ.38 వేల కోట్లతో ప్రాణహిత–చేవెళ్లను చేపట్టారు. ప్రాణహిత–చేవెళ్లను పక్కన పెట్టి కేసీఆర్? కాళేశ్వరం ఎత్తిపోతల చేపట్టారు. కమీషన్లకు కక్కుర్తి పడి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన ప్రాజెక్టుతో 168 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశారు. ఇలా ఇన్ని టీఎంసీలు ఎత్తిపోసేందుకు రూ.7 వేల కోట్ల కరెంటు బిల్లు ఖర్చు అవుతోంది. ఎత్తిపోసిన 168 టీఎంసీలలో మళ్లీ 112 టీఎంసీలు వృథాగా కిందకు వదిలారు. చచ్చిన పార్టీని బతికించుకునేందుకు మళ్లీ జలాల సెంటిమెంట్?ను ఎత్తుకున్నారు. ఏపీని బూచీగా చూపి పార్టీని పునరుజ్జీవం చేసుకునేందుకు ఫామ్‌హౌస్‌లో క్షుద్రపూజలు చేశారు.'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. గోదావరిలో వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయని కేసీఆర్?మాట్లాడారని సీఎం రేవంత్ గుర్తు చేశారు. కేటాయింపులు ఉన్న 968 టీఎంసీలు వాడుకోకుండా వృథాగా పోతున్నాయని ఎలా అంటారని ప్రశ్నించారు. ప్రాజెక్టులు పూర్తి చేసి వాడుకుంటే ఇంకా మిగులు జలాలు ఎక్కడ ఉంటాయని ప్రశ్నల వర్షం కురిపించారు. మిగులు జలాలతోనే బనకచర్ల కట్టుకుంటున్నామని ఏపీ చెప్తోందని, కేసీఆర్ మాటలతోనే గోదావరి జలాలను కృష్ణాకు తరలించే ప్రయత్నాలను జగన్ చేపట్టారని ఆనాటి విషయాలు గుర్తు చేశారు. జగన్ సీఎంగా ఉన్నన్ని రోజులు ఏపీ ప్రాజెక్టుల గురించి కేసీఆర్, హరీశ్‌రావు మాట్లాడలేదన్నారు. జగన్ దిగిపోయి, చంద్రబాబు రాగానే జలాల సెంటిమెంట్‌ను కేసీఆర్ రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు. చేపల పులుసుకు ఆశపడి రైతుల ప్రయోజనాలను మేము ఫణంగా పెట్టేవాళ్లం కాదని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు.

# రాష్ట్ర కన్వీనర్ గా పోతుల గాంధీ బాబు

మనప్రజాప్రతినిధి//రాజన్న సిరిసిల్ల జిల్లా:రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డి పేట్ మండల్, అక్క పెల్లి గ్రామానికి చెందిన పోతుల గాంధీ బాబును, జన ప్రతిధ్వని వేదిక (ఎన్జీఓ) స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కమిటీ కన్వీనర్ గా పోతుల గాంధీ బాబు ,నియామకం అయ్యారు. సోమవారం రోజున సంస్థ రాష్ట్ర అధ్యక్షులు బాస మహేష్, అక్కపల్లి గ్రామానికి చెందిన పోతుల గాంధీ బాబు, ను రాష్ట్ర కమిటీ కన్వీనర్ గా నియమిస్తూ నియామక పత్రం జారీ చేశారు. వీరి నియామకం వెంటనే అమలులోకి వస్తుందని మహేష్ నియామక పత్రంలో పేర్కొన్నారు. ఈ నియామకం సందర్భంగా గాంధీ బాబు, మాట్లాడుతూ..తనపై నమ్మకంతో పెట్టిన బాధ్యతకు న్యాయం చేయుటకు రాష్ట్రములో జరుగుతున్న అన్యాయాల పై ఎప్పటికప్పుడు చట్టపరమైన సలహాలు



**-జన ప్రతిధ్వని వేదిక (ఎన్జీఓ) రాష్ట్ర కమిటీ కన్వీనర్ గా గాంధీబాబు, నియామకం...**

సూచనలు తీసుకుంటూ బాధితులకు అండగా నిలవడంతో పాటు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జన ప్రతిధ్వని వేదిక (ఎన్జీఓ) స్వచ్ఛంద సంస్థ బలోపేతానికి ఆశయాల సాధనకు ఎల్లవేళలా కృషి చేస్తానని గాంధీ బాబు తెలిపారు.

# సైబర్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించండి

మనప్రజాప్రతినిధి //రాజన్నజిల్లా జూలై, 01:ఈసందర్భంగాఎస్పీ గారు మాట్లాడుతూ.....సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్లో నియమించబడ్డ సైబర్ వారియర్స్ సైబర్ నేరాలపై వచ్చే పిర్యాదులపై తక్షణమే స్పందించి కేసులు నమోదు చేయాలని, సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తులు డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.అనుకోని రీతిలో సైబర్ నేరానికి గురైతే ఖంగారు పడకుండా వెంటనే 1930 ఫోన్ నెంబర్ గాని,దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో ఉన్న సైబర్ వారియర్ ని సంప్రదించాలన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్లలో సైబర్ వారియర్స్ కి ప్రత్యేకంగా ప్రజలకు అందుబాటులో



**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్.,**

**-జిల్లాలో సైబర్ నేరాల నియాత్రణే లక్ష్యంగా ప్రతి సైబర్ వారియర్స్ పని చేయాలి.**

ఉండేలా ఒక ఫోన్ నెంబర్ అందజేయడం జరిగిందన్నారు.పోలీస్ స్టేషన్లలో ఉన్న సైబర్ వారియర్స్ కి అనుమానిత లింక్స్ విశ్లేషించడం,అలాగే సోషల్ మీడియా,ఆన్లైన్ ఆర్థిక మోసాలపై దర్యాప్తు చేయడం వంటి వాటిపై వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్,ఇతర ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు.పోలీసు అధికారులు నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని,డిజిటల్ అరెస్టులని కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందని, సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ఉండటానికి అప్రమత్తతే ప్రధాన ఆయుధం అన్నారు.ఈసమావేశంలో జిల్లా సైబర్ సెల్ ఆర్. ఎస్.ఐ జునైద్, సైబర్ సెల్ సిబ్బంది, అన్ని పోలీస్ స్టేషన్ల సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ లకు సన్మానం





మనప్రజాప్రతినిధి//తిరుమలగిరి:తిరుమలగిరి మండల కేంద్రంలోని వెన్నెల నర్సింగ్ హోమ్ లో డాక్టర్స్ డే ను పురస్కరించుకొని బీసీ కులాల ఫెడరేషన్ తో పాటు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాడు తిరుమలగిరి పట్టణానికి చెందిన పలువురు డాక్టర్లను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా బీసీ కులాల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వై నవీన్ మాట్లాడుతూ వైద్య రంగంలో డాక్టర్ల పాత్ర ఎంతో అమోఘమైందని అన్నారు సమాజ సేవలో డాక్టర్లు చేస్తున్న కృషి మరువలేదే అన్నారు ఒక రోగికి ప్రాణం పోయాలంటే డాక్టర్ పాత్ర ఎంతో ముఖ్యమని వారి వైద్య సేవలను గుర్తించాలని ఆయన కోరారు ఈ సందర్భంగా డాక్టర్లు మాజీ డి ఎం హెచ్ ఓ గుండాల మురళీధర్ విజయేందర్ రామచంద్ర గౌడ్ సుందర్ ఆలేటి శంకర్ చంద్రారెడ్డి సురేష్ తను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పూసవదు సోమాచారి అడ్డబొట్టు చారి వై ఉప్పలయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జులై 01:ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలం, గౌరిగూడెం గ్రామం లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి గౌరిగూడెం గ్రామం లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఏడుకొండలు కుటుంబానికి అందజేసారు సత్తుపల్లి ఎమ్మెల్యే,అనంతరం గ్రామం లోని పల్లె ప్రకృతి వనం కు సీసీ రోడ్ మంజూరు చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ



ఆనంద్, గాదె చెన్నారావు, చల్లగుల్ల నర్సింహారావు, కమల్ పాషా, గోళ్లమూడి మధుబాబు, అక్కిరెడ్డి, మట్టా చెన్నారావు, అగోతు రామారావు, సూర్య, జీకే, నల్లంటి, రాంబాబు, , హర్ష సాయి, కిరణ్, తాణికి శ్రీను, మహేష్, కృష్ణవేణి, అపర్ణ, సాంబు, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాగా చదువుకొని మంచి పేరు తేవాలి...

మనప్రజాప్రతినిధి //తిరుమలగిరి: తిరుమలగిరిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మంగళవారం తిరుమలగిరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సభాస్థలి పరిశీలనలో భాగంగా వచ్చిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,జిల్లా ఎస్పీ నరసింహ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. బాలుర రెసిడెన్షియల్ స్కూలు నందు పదవ తరగతి క్లాసును ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదవాలని ముందు ప్రణాళికతో అభ్యసించాలని లక్ష్యాన్ని చేరుకునే విధంగా ప్రణాళికను రూపొందించుకోవాలని కలెక్టర్ తెలిపారు. అందరూ బాగా చదువుకొని జిల్లాకు మంచి పేరు తేవాలని వచ్చే పదవ తరగతి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమానం అందజేస్తానని కలెక్టర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నేను, ఎస్పీ ఇద్దరం గ్రామస్థాయి నుండి చదువుకొని ఈ స్థాయికి చేరుకున్నామని కలెక్టర్ తెలిపారు. బాగా చదువుకొని



**-ముఖ్యమంత్రి రాక సందర్భంగా బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలన....**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్....**

మంచి ఉద్యోగాలలో స్థిరపడితే మాకు ఆనందంగా ఉంటుందని తెలిపారు. అనంతరం పట్టణంలోని బహిరంగ సభ కొరకు సభా స్థలాన్ని పరిశీలించారు. ఈనెల 14వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నందున మున్సిపల్ పరిధిలోని మాలిపురంలో గల స్థలాన్ని పరిశీలించారు, అక్కడనుండి తాసిల్దార్ కార్యాలయం పక్కన గల స్థలాన్ని వారు పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కొరకు అందరూ తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు డి ఆర్ డి ఓ వివి అప్పారావు ఆర్డిఓ వేణుమాధవ రావు ,ఎంపీడీవో లాజర్ తాసిల్దార్ హరిప్రసాద్ డిఎస్పి ప్రసన్నకుమార్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# ఈనెల 14న కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా

హైదరాబాద్//మనప్రజా ప్రతినిధి దినపత్రిక ):స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 14వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో... స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలుకి అఖిలపక్షాన్ని ప్రధానమంత్రి వద్దకు తీసుకెళ్లే బాధ్యతను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకోవాలని అలాగే రాష్ట్రానికి చెందిన బిజెపి నేతలు కూడా కలసి రావాలని కాంగ్రెస్ బిజెపి రెండు సమన్వయంతో పనిచేసి తెలంగాణలో శాసనసభలో ఆమోదించిన బీసీ బిల్లును కేంద్రంలో రాష్ట్రపతిచే ఆమోద ముద్ర వేయించిషెడ్యూల్ తొమ్మిదిలో చేర్చే విధంగా చర్యలు చేపడితేనే తెలంగాణలో 42 శాతం స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ సాధ్యమవుతుందని ఆయన అన్నారు. బిజెపి బీసీల పట్ల మొదటి నుంచి వ్యతిరేక ధోరణి అవలంబిస్తున్నదని అందుకు ఉదాహరణ వాళ్ళ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా అగ్రవర్ణాల చెందిన వారికి మాత్రమే కేటాయించుకున్నారని అది వారి పార్టీ



అంతర్గత విషయమైనప్పటికీ బీజేపీ పార్టీ బీసీ వ్యతిరేకతను మరొకసారి బహిర్గతం చేసిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఏది ఏమైనాప్పటికీ బీసీల పట్ల సవతితల్లి ప్రేమ చూపించకుండా 56% ఉన్న బీసీలకు కనీసం 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వ ఉన్నదని అందుకు అన్ని బిసి సంఘాలు ఏకమై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నం అయిందని ఆయన తెలిపారు

# పునర్జన్మను అందించే వారే డాక్టర్

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జులై 01:– తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్ తోడుపునూరి రాజు సమాజం యొక్క సంక్షేమం,శ్రేయస్సుకు వైద్యులు అపారమైన కృషి చేస్తున్నారని తెలంగాణ ఫార్మసీ మెంబర్ తోడుపునూరి రాజు అన్నారు. మండల కేంద్రము లోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం లో పాల్గొని డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లను శాలువాలతో సత్కరించరు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రాణాపాయ, స్థితిలో ఉన్న వారికి మెరుగైన వైద్యం అందించి, వారికి పునర్ జన్మ,ప్రసాదించే వారే వైద్యులు అని, వారు దైవ సమానులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ మౌనిక , డాక్టర్ రమేష్, డాక్టర్ అఫ్రిన్, మండల మెడికల్ ఏరియా



అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోశాధికారి సత్యనారాయణ, కెమిస్ట్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కృతజ్ఞతలు

మనప్రజాప్రతినిధి//చేర్యాల :వినతి పత్రానికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత ధన్యవాదాలు తెలియజేసిన సిపిఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి జనగామ నియోజకవర్గం చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో గత మూడు నెలల కింద రెండవ వార్డ్ లోని బోరు మోటర్ కాలిపోగా గత మూడు నెలల నుంచి ఇబ్బంది పడుతున్న విషయం గర్నపల్లి పాండు కత్తుల భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే కత్తుల భాస్కర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి పల్లె రజితకు వినతి పత్రం సమర్పించిన వెంటనే మోటర్ రిపేరింగ్ చేయించి ఒకటో వార్డు, రెండవ వార్డు లోని సుమారు వంద కుటుంబాలకు త్రాగునీరు అందించారు. దీనికి ప్రత్యేకంగా ఒకటవ వార్డు, రెండవ వార్డ్ తరపున ప్రత్యేకంగా కత్తుల భాస్కర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు, రెండవ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# బెల్ట్ షాపు కు పోలీసులు కౌన్సిలింగ్




మనప్రజాప్రతినిధి//రాజన్నజిల్లా జూలై ,01: రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలో వివిధ గ్రామాలలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న, బెల్ట్ షాపు యజమానులను ఈరోజు ఎస్ఐ గారు పోలీస్ స్టేషన్లకు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే వారిని ఎమ్మార్వో గారి ముందు బైండ్ డోర్ చేయడం జరుగుతుందని, అలాగే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. బెల్ట్ షాపులను నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించడం వల్ల గ్రామాలలో రోడ్డు యాక్సిడెంట్లు మరియు మండలంలో లా అండ్ ఆర్డర్ ఇష్యూస్ ఎక్కువగా జరుగుతున్నాయి ఇట్టి విషయం దృష్టి ఉంచుకొని బెల్ట్ షాప్ నిర్వాహకులు, బెల్ట్ షాపులను నిర్వహించకూడదని తంగళ్ళపల్లి ఎస్ఐ గారు వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వార్నింగ్ ఇవ్వడం జరిగింది అని ఒక ప్రకటన ద్వారా తెలిపారు

# దేశ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు



నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి:భారత దేశ ప్రయోజనాలను, ప్రతిష్టను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమించాలని, భారతీయులపై అమెరికా దుర్మార్గపు చర్యలను ఆపాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను అన్నారు. మంగళవారం నాడు ఆయన నేరేడుచర్ల మండల కేంద్రంలో పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ నరేంద్రమోదీ విధానాలు దేశానికి ప్రమాదకరమని, దేశాన్ని తిరోగమన దిశలో తీసుకెళ్లే విధానాలను అనుసరిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు వత్తాసు పలుకుతూ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రతిష్టను నష్టపరిచే చర్యలను దేశ పౌరులు తిప్పికొట్టాలని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని చెప్పడం చూస్తే, మన దేశ ప్రతిష్టను మోడీ తాకట్టు పెట్టాడనడానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. మోడీ ట్రంప్ మాటలను సైతం ఖండించలేదని వారు అన్నారు. భారత పౌరులపై అమెరికా దుర్మార్గంగా వ్యవహరించడాన్ని అభ్యంతరం

**-దేశ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమిద్దాం**

**-ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను యువతకు పిలుపునిచ్చారు**

చెప్పడంలో విఫలమవడం ద్వారా మరోసారి తన క్రూరమైన వైఖరిని బహిర్గతం చేసిన మోడీ ప్రభుత్వం మౌనం వహించడం సిగ్గుచేటన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయ ప్రయోజనాలను కాపాడతామని గొప్పలు చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం వాస్తవానికి, ఇటువంటి కఠినమైన బహిష్కరణ చర్యల నేపథ్యంలో తన సొంత ప్రజలకు కనీస గౌరవాన్ని అందించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా ముందు లొంగిపోయారని మండిపడ్డారు. దేశంలోని యువతకు అవసరమైన నిర్దిష్ట ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని వారు ధ్వజమెత్తారు. ట్రంప్ ను ప్రపంచ అధ్యక్షుడుగా చేసేందుకే మోడీ విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. మోడీ, ట్రంప్ వల్ల ఆయా దేశాలకు ఒరిగిందేమి లేదని వారు ఉద్ఘటించారు.అందుకే ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూలై 2న చలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడికి పిలుపునిస్తుందని ఇట్టి కార్యక్రమానికి యావత్ యువత కదిలి రావాలని పిలుపునిచ్చారు.

# కరెంట్ షాక్ తగిలి వ్యవసాయ కూలీ మృతి

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట /నార్సింగి, జులై 1: వ్యవసాయం దగ్గర పని చేస్తున్న పొలం వద్ద, బోర్ స్టార్టర్, మరమ్మత్తులు చేస్తుండగా,విద్యుత్ షాక్ తగిలి వ్యవసాయ కూలీ మృతి చెందిన ఘటన నర్సింగ్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక నర్సింగ్ ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్,తెలిపిన వివరాల ప్రకారం, పట్టణ నికి చెందిన వంజరి నర్సింహులు (32) మండల పరిధిలోని కాసులాపూర్ గ్రామం లోని ఏశబోయిన గణేష్,వద్ద పొలం లో కూలి చేసుకుని జీవనం సాగించేవాడు. రోజూ మాదిరిగా ఉదయం, పని కోసం నార్సింగి లోని షాదుల్లాః బాబా దర్గా, వెనుక గల గణేష్ కు చెందిన పొలానికి వెళ్ళాడు. అనంతరం పొలం లోని స్టార్టర్, వైర్లు సరి చేస్తుండగా, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య వంజరి వెంకటమ్మ,ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామయంపేట్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# బిజెపి పార్టీని బలోపేతం చేస్తాం

మనప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 01 జులై : ఇల్లంతకుంట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా నరపరాజు రామచంద్ర రావు నియామకం పై హర్షం వ్యక్తం చేస్తూ బాణసంచా కాల్చి పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల మద్దతు,పార్టీ నిబద్ధతకు ప్రతిరూపంగా తెలంగాణ బిజెపి అధ్యక్షుడిగా నియమితులైన ఎన్. రామచంద్ర రావు కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.వారి నాయకత్వం రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారానికి, న్యాయ పోరాటాలకు నూతన ఒరవడిగా మారుతుందని అన్నారు. తెలంగాణలో బిజెపి, మనమోదీ ఆశయాలను మరింత



**-ఇల్లంతకుంట మండల శాఖ అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్**

బలపరుస్తూ వారి సారథ్యంలో తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే విధంగా ప్రతి కార్యకర్త, నాయకులు పాటుపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయి గౌడ్, రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్ కొలనూరు ముత్తక్క,మాజీ అధ్యక్షులు నాగ సముద్రాల సంతోష్, అసెంబ్లీ కోకన్వీనర్ బత్తిని స్వామి, మండల నాయకులు చిమ్మరగొట్టే శ్రీనివాస్, క్రియాశీల సభ్యులు పినకాసి అనిల్, బూత్ అధ్యక్షులు పిల్లి గోపి, తుమ్మనపల్లి కమలాకర్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

పాలక వీడు//మనప్రజా ప్రతినిధి:మహా జననేత మందకృష్ణ మాదిగ ఆదేశం మేరకు జులై 7న జరిగే జెండా పండుగను విజయవంతం చేయాలి. పాలకీడు మండలం బెట్టెగూడెంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని మంద నాగయ్య అధ్యక్షతన ఎన్నిక సమావేశం జరగగా ఎమ్మార్పీఎస్ సీనియర్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాలకీడు మండల ఇన్చార్జి ఇంజమూరి మల్లయ్య మాదిగ పాలకీడు మండల ఎమ్మార్పీఎస్ యువసేన నాయకులు అమరారపు జేమ్స్ లు పాల్గొని గ్రామ కమిటీ ఎన్నికల నిర్వహించడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా పిట్ట పవన్ మాదిగ ఉపాధ్యక్షులుగా



ములకలపల్లి నాగరాజు మాదిగ ప్రధాన కార్యదర్శిగా మంద మర్యాద మాదిగ కార్యదర్శిగా దేవరకొండ ప్రకాష్ మాదిగ అధికార ప్రతినిధిగా గుడుగుంట్ల అఖిల్ మాదిగ ఏడుగురు కార్యవర్గ సభ్యులు గా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మంద మహేష్ మాదిగ యంజమూరి ప్రవీణ్ మాదిగ ములకలపల్లి అరుణ్ మాదిగ పలకట్ల ఇర్మియ మాదిగ పాల్గొన్నారు

# నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవం

నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి:జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నేరేడుచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులను ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పున్న నాగిని, డాక్టర్ శృతి,డాక్టర్ సౌమ్యశ్రీ, బస్తీ దవాఖాన డాక్టర్ సాయిరాం హెల్త్ అసిస్టెంట్ నరసయ్య తదితరులకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి నేతృత్వంలో వైద్యులను సన్మానించారుసన్మానం. అనంతరం వారు మాట్లాడుతూ వైద్యులు సమాజానికి ఎనలేని సేవలందిస్తున్నారని, వారిని గౌరవించడం మన సమాజ బాధ్యత. వారి సేవలు ఎనలేనివి అని వారు



సమాజంలో గొప్ప ఉన్నతమైన స్థానాన్ని పొంది అందరి మన్ననలు పొందుతున్నారని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ సీతారామ్ రెడ్డి, డిస్టిక్ చైర్పర్సన్ బట్టు మధు, ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, పూర్వ అధ్యక్షులు రామస్వామి, కందిబండ శ్రీనివాస్, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, తక్కెళ్ళ నాగార్జున, కీత కనకయ్య, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో, పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట జులై 01:చేగుంట మండలం,మక్కా రాజుపేట గ్రామానికి చెందిన ఎర్రగోళ్ల ఎల్లం( 36 ) తన ఇంటి నిర్మాణానికి 8 లక్షల రూపాయలు అప్పులు చేసి,అప్పులను ఎలా తీర్చాలో తెలియక, తన పొలం వద్ద పురుగుల మందు తాగి, కుటుంబ సభ్యులకు తెలుపగా, వెంటనే, కుటుంబ సభ్యులు,బంధువులు నార్సింగ్ లోని ప్రైవేట్ చారి ఆసుపత్రికి తీసుకువెళ్లి,ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్య నిమిత్తం, సుచిత్రా. లోని రష్ ఆసుపత్రి కి తరలించారు, చికిత్స పొందుతూ ఈరోజు మరణించినాడు, మృతుని భార్య ఎర్రగోళ్ల రేణుక , ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్ ఐ 2, బిఖ్య నాయక్. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించరు



# ఆపరేషన్ ముస్కాన్- ఎక్స్ ఐ పోస్టర్



మన ప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం బాలకార్మికుల వివరాలు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి బాల కార్మిక వ్యవస్థ సమూల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాధ్యతగా వ్యవహారించాలి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడుత కార్యక్రమం



జూలై 1 నుండి 31వ తారీఖు వరకు జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం రోజు ఆపరేషన్ ముస్కాన్- ఎక్స్ ఐ అధికారులు మరియు సిబ్బందితో కలిసి ఎస్పీ కార్యాలయంలో పోస్టర్ ను ఆవిష్కరించారు.బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతీ సబ్ డివిజన్ పరిధిలో ఒక ఎస్సై మరియు నలుగురు సిబ్బందిని ఒక బృందంగా నియమిచడం జరిగిందని తెలిపారు.పోలీసు శాఖతో పాటు ఇతర శాఖల అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా 05 ప్రత్యేక బృందాలు ఈ నెల రోజులపాటు ఆపరేషన్ ముస్కాన్- ఎక్స్ ఐ లో భాగంగా బాలకార్మికులను గుర్తించడానికి దాడులు నిర్వహిస్తారని తెలియజేసారు.గత జనవరిలో జరిగిన ఆపరేషన్ స్మైల్ లో 40 మంది పిల్లలను గుర్తించి రాష్ట్రంలోనే జిల్లా ఐదో స్థానంలో నిలిచిందని తెలిపారు.ఎక్కడైనా బాలకార్మికులను గుర్తిస్తే వెంటనే 1098 లేదా డయల్ 100 లేదా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ ఐ నకు జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ ఐ బృందాలలో నియమింపబడిన పోలీస్ అధికారులు,సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో స్థానిక పి ఆర్ ఫంక్షన్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.జిల్లాలో పలు హాట్ స్పాట్స్ ను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నిఘా ఉంచాలని ఈ సందర్భంగా డిఎస్పీ రెహమాన్ ముస్కాన్ అధికారులకు సూచించారు.గతంలో ఆపరేషన్ ముస్కాన్ ద్వారా రెస్క్యూ చేసిన పిల్లల యొక్క ప్రస్తుతం పరిస్థితి గురించి తెలుసుకోవాలని అన్నారు.బడికి వెళ్లకుండా చదువు మానేసి పనులు చేస్తున్న పిల్లలను గుర్తించి వారిని మరలా స్కూల్లో చేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని తెలిపారు.కిరాణషాపులలో,మెకానిక్ షాపులలో,హొటళ్లలో,ఇటుక బట్టీలలో,పౌల్ట్రీ ఫామ్ లలో,రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు మరియు ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన,వదిలివేయబడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం,లేదా వారిని సంరక్షణా గృహాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు.చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయిస్తున్నట్లు దృష్టికి వస్తే వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి స్వర్ణలత లెనీనా,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డీసిపీఓ హరి కుమారి,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు,చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ సందీప్ మరియు ఎస్సైలు రమాదేవి,విజయ కుమారి, ఏసోబు,సూర్యం మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి విద్యార్థి మృతి



మనప్రజాప్రతినిధి//చేగుంట మండల్,జులై 01:మాసాయిపేట గ్రామానికి చెందిన విద్యార్థి దొంతి అక్షయ ( 15) తరచుగా తమ తల్లి,దండ్రులు, సంసార విషయంలో ప్రతి రోజు గొడవ పడుతున్నారని,మనస్థాపము చెంది తేదీ 12. 6. 2025 నాడు రాత్రి ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగ గా, కుటుంబ సభ్యులు గమనించి, మెరుగైన చికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ రాత్రి చనిపోయినదని మృతురాలు తండ్రి దొంతి నరసింహులు, ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై జి చైతన్యకుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించరు.

# వైద్యులు దైవంతో సమానం...



మనప్రజా ప్రతినిధి//శ్రీకాకుళం జిల్లా:వైద్య వృత్తి అపూర్వమైనది. నరుబుజ్జిలి మండలంలో హాస్పిటల్ నందు డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్ సాహితీ ప్రియదర్శిని ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందుగా డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు దైవంగా భావించేది ఒక్క డాక్టర్ నేనని గుర్తు చేశారు.దైవం వైద్యుల రూపంలో వచ్చి ప్రజలకు సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. కుటుంబాన్ని వదిలి పగలు రాత్రి తేడా లేకుండా వృత్తి దైవంగా భావిస్తూ ప్రజల ప్రాణాలను రక్షిస్తున్నది ఒక్క డాక్టర్ మాత్రమే అని కొనియాడారు.. హాస్పిటల్ లోని ఘనంగా సత్కరించారు.మోహన్ రావు హెచ్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇంటి వద్దకే పెన్షన్.......

మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం :1-7-2025 మంగళవారం ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామం మరియు బీసీ కాలనీ నందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వృద్ధులు వితంతువులు వికలాంగులు వారి ఇళ్ల వద్దకు వెళ్లి అందజేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంవత్సరానికి 34 వేల కోట్ల రూపాయలను పెన్షన్ల రూపంలో అందిస్తున్న ఏకైక సంక్షేమ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు అదేవిధంగా సమపాళ్లలో సంక్షేమాన్ని అభివృద్ధిని రాష్ట్రంలో అందజేస్తున్నటువంటి నాయకుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్ గ్రామ మాజీ సర్పంచ్ శివశంకర్ రెడ్డి పార్టీ నాయకులు శంకర్ రెడ్డి ధనంజయులు బత్తి రెడ్డి వెంకటేష్ గురవయ్య యాదవ్ వెయ్యి లింగాల రెడ్డి హరీష్ చిరంజీవులు జై రాంరెడ్డి తదితరులతో పాటు వీఆర్వో పంచాయతీ సెక్రెటరీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# నాణ్యమైన పోషకాహారం అందించాలి



మనప్రజాప్రతినిధి//ఖమ్మంజిల్లా: విద్యార్థులతో కలిసి పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్ సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలి మంచుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖమ్మం కనీస విద్యా ప్రమాణాలు ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలంలో మంగళవారం పర్యటించారు. మంచుకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థుల తెలుగు పద్యాలు, ఆంగ్లం చదివే పరిజ్ఞానాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ప్రభుత్వ ఆదేశాలనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని విద్యాధికారులకు సూచించారు. ఆంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి రూమ్, మందుల స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థికి తెలుగు చదవడం, ఇంగ్లీష్ మాట్లాడటం అనర్గళంగా వచ్చేలా చూడాలని అన్నారు. పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేటట్లు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని, ఇందుకు ప్రారంభం నుండే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. శిశువుల ఎదుగుదల మానిటరింగ్ నిరంతరం చేయాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళలకు వంద శాతం టీకాలు వేయించాలని అన్నారు. కలెక్టర్ పర్యటన సమయంలో జిల్లా విద్యాధికారి ఎస్. సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు కరుణ కుమారి, వైద్యులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.



# ప్రాణాన్ని రక్షించే దేవుళ్లు డాక్టర్లు

**-చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.శ్రీను**

**-చేర్యాల డాక్టర్ల ఆద్వర్యంలో భారీ ర్యాలీ**

**-యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత గుండె వైద్య శిబిరం**



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: చేర్యాల పట్టణ కేంద్రంలో చేర్యాల పట్టణంలో సీడీఏ (చేర్యాల డాక్టర్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో డాక్టర్స్ డే పురస్కరించుకొని మంగళవారం యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో అక్షర ఆసుపత్రిలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అంతకుముందు చేర్యాల గాంధీ సెంటర్ నుండి విద్యార్థులు, పట్టణ ప్రజలు, నాయకులతో డాక్టర్లు హనుమాన్ టెంపుల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ మానవహారంగా ఏర్పడి డాక్టర్స్ అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేర్యాల సిఐ ఎల్. శ్రీను హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు డ్రగ్స్ కు బానిసై తమ విలువైన జీవితాలలో ఆగం చేసుకోవద్దని సూచించారు. ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ముందస్తు జాగ్రత్త పడుతూ ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచనలు చేస్తూ డాక్టర్లు తన వ్యాపారం నడవడం ముఖ్యం కాదని ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. ఆగిపోయే ఊపిరిని నిలిపే ప్రత్యక్ష దైవం,ఆపద సమయంలో కూడా నిస్వార్థంగా సేవలు అందిస్తూ తమ ప్రాణాలను సైతం ప్రాణంగా పెట్టి ఇతరుల ప్రాణాలు కాపాడేందుకు నిరంతరం శ్రమిస్తూ సమాజ శ్రేయస్సు కోసమే బతుకే డాక్టర్ లందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్సై పీ.నీరేష్,చేర్యాల ఎంఈఓ రచ్చ కిష్టయ్య, ప్రొహిబిషనరీ ఎస్ఐ సమత, యశోద హాస్పిటల్ కార్డియాలజిస్టు డాక్టర్ శ్రీకాంత్, చేర్యాల డివిజన్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, ఉపాధ్యక్షులు ఏడెల్లి సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి తుంగ రఘునందన్ రాణా, బాలకిషన్, సతీష్, సిద్దిపేట ఆర్థోపెటిక్ డాక్టర్ మేక శ్రీకాంత్, స్థానిక నాయకులు, పుర్మ ఆగంరెడ్డి, దాసరి కళావతి, అంకుగారి శ్రీధర్ రెడ్డి, అందె బీరయ్య, మేడిశెట్టి శ్రీధర్,అందె అశోక్,మేక మల్లేశం, పుర్మ వెంకట్ రెడ్డి, ముస్త్యాల నాగేశ్వర్ రావు,తడక లింగమూర్తి, పాల లక్ష్మీనారాయణ, దాసరి శ్రీకాంత్,బుట్టి సత్యనారాయణ,ఎండి జహురుద్దీన్,తాటికొండ సదానందం,చందా శ్రీకాంత్,ప్రైవేట్ పాఠశాల సంఘం అధ్యక్షులు తౌట రామాంజనేయులు, మల్లారెడ్డి,దేవేందర్ రెడ్డి, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



# వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు...



మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా :వైద్య వృత్తి అపూర్వమైనది...తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..ఆధార్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రఫీ ఆధ్వర్యంలో తిరుపతి రుయా హాస్పిటల్ నందు డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుయా హాస్పిటల్ సూపర్డెంటేడ్ డాక్టర్ రాధా, ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవి ప్రభు, ట్రాఫిక్ సిఐ సంజీవ్ కుమార్ లతో కలసి తుడా చైర్మన్, టీటీడీ ఎక్స్ అఫీషియో సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు దైవంగా భావించేది ఒక్క డాక్టర్ నేనని గుర్తు చేశారు.దైవం వైద్యుల రూపంలో వచ్చి ప్రజలకు సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. కుటుంబాన్ని వదిలి పగలు రాత్రి తేడా లేకుండా వృత్తి దైవంగా భావిస్తూ



ప్రజల ప్రాణాలను రక్షిస్తున్నది ఒక్క డాక్టర్ మాత్రమే అని కొనియాడారు.. ఈ సందర్భంగా రూయ హాస్పిటల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన సిల్వర్ జూబ్లీ ఆడిటోరియంను ఆధునికరించాలని సూపర్డెంట్ డాక్టర్ రాధా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని కోరగా వెంటనే ఆయన స్పందిస్తూ త్వరలోనే సిల్వర్ జూబి ఆడిటోరియం ఆధునికరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవి ప్రభు, రూయ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ రాధా, ట్రాఫిక్ సిఐ సంజీవ్ కుమార్, రుయా హాస్పిటల్ లోని వివిధ విభాగాల డాక్టర్లను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. అనంతరం వైద్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ని సత్కరించారు.

# జోరు వానలో పెన్షన్ల పంపిణీ



మనప్రజాప్రతినిధి//శ్రీకాకుళం జిల్లా:వద్దకేవెళ్లిఅవ్వా తాతలకి , వికలాంగులకి ఒంటరి మహిళలకుపెన్షన్ల అందజేసిన ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్

శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గం సరబుజ్జిలి మన ప్రజా ప్రతినిధి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం లోని సరుబుజ్జిలి మండలం లోని మూల సవలాపురం గ్రామం లో ఉదయం ఆరు గంటలకే భారీ వర్షంలో కూడా లబ్ధిదారులు ఇంటి వద్దకు వెళ్లి స్వయంగా ఆమదాలవలస గౌరవ శాసనసభ్యులు మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ శ్రీ కూన రవి కుమార్ గారు పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతీ పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడడం లక్ష్యంగా పనిచేస్తుందని అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు



అని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన మరుక్షణం నుండే అవ్వ తాతలకు 3000 రూపాయలు పెన్షన్ 4000 రూపాయలకు, వికలాంగులకు 6000 రూపాయలు కి, శాశ్వత వికలాంగులకు 15000 రూపాయలు పెంచిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివ్వాలా సూర్యం గారు, మండల పార్టీ అధ్యక్షులు అంబాల రాంబాబు , గ్రామ సర్పంచ్ తర్లాడ రాధాకృష్ణ సురేంద్ర , పల్లి సురేష్ తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దోచుకో దోచుకో




మనప్రజాప్రతినిధి //ఏర్పేడు మండలం:మన చంద్రగిరి నియోజకవర్గం పలు సమస్యలతో సతమతమవుతుంది. మేము అది చేస్తాం, ఇది చేస్తాం అని గొప్పలు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటి ఆచరణలో విఫలమైంది. "దోచుకో.. పంచుకో" అనే నినాదంతో ముందుకు దూసుకు వెళుతున్నట్టుంది వీరి నైజం. వీరి విధానాల వల్ల మన నియోజకవర్గం వనరులను, సౌకర్యాలను కోల్పోవాల్సి వస్తుంది. దీంతో ముందు ముందు నియోజకవర్గం ప్రజలు చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి

## -దూసుకుపోతున్న నాయకులు..... సమస్యలతో సతమవుతున్న ప్రజలు....

దాపురించేలా వుంది. ప్రభుత్వ స్థలాలు, ఆలయాలు, బళ్ళు కాదేది ఆక్రమణకు అనర్హం అన్న రీతిలో వీరి దందా కొనసాగుతుంది. అటు రెవెన్యూ అధికారులు గానీ.. ఇటు పోలీసు యంత్రాంగం వీరి ఆటలను, అక్రమాలను చోద్యం చూస్తుందే గానీ చర్యలు తీసుకోవడంలో విఫలమవుతుంది. ప్రస్తుతం తిరుపతి రూరల్ మండలంలోని పేరూరు పంచాయతీలోని సర్వే నెం. 529 4ఏ లోని ఆన్ లైన్ అడంగల్లో అనాదీనంగా వున్న ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారన్న అందరికీ తెలిసిందే. అలాగే కసిం కాలువ గడ్డ, చెరువు, కాలువ భూముల్లో కొందరు కూటమి ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని అక్రమ కట్టడాలు, నిర్మాణాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే వీరు చేస్తున్న అక్రమాల చిట్టా చాలా వుంది. వ గా నియోజకవర్గంలో ఈ సమస్యలే కాకుండా చాలా మంది కూటమి ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని ఇసుక, గ్రావెల్ మొదలైన పలు రకాలు దోపిడీ చేస్తున్నారు. అలాగే మీకు తెలియని విషయమేమి కాదు. ఈ మధ్య ఆలయాల పైన కూడా దౌర్జన్యాలు చేసి కూల్చేసి ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉదా: తిరుచానూరు వద్ద వారాహీ ఆలయం, దామినీడు వద్ద అమ్మవారి గుడులను కూల్చేసిన విషయం తమకు తెలిసినదే. వ రా కా వ్య క ం చేరుతున్న వీరి ఆక్రమాలు, అన్యాయాలను గాడిలో పెట్టాల్సిన అధికార యంత్రాంగం, పాలకులు నిమ్మకు నిరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. ఈ అక్రమాలు ఇలానే సాగితే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మేము ప్రజలతో మమేకమై ప్రత్యక్ష ఉద్యమాలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటాము. ఇటువంటి అన్యాయాలను మీడియా రంగం కూడా ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత వుందని కోరుకుంటున్నాను. ఈ రోజు అనగా సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం కూడా సమర్పించడం జరిగింది ధన్యవాదములతో

# బిల్ కలెక్టర్ మోసాలు..

## లబోదిబో మంటున్న పేద ప్రజలు...




మనప్రజాప్రజతినిధి//తిరుపతి జిల్లా:తిరుపతి జిల్లా తిరుచానూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో బిల్ కలెక్టర్ 22,42,193 రూపాయలు ప్రజాధనం స్వాహా. తిరుచానూరు పంచాయతీ కార్యాలయంలో గత 14 సంవత్సరాలుగా బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి రమేష్ అక్షరాల 22,42,193. రూపాయలు తన సొంత ప్రయోజనాల కోసం ఇంటి పన్నుల రూపంలో వసూలు చేసిన ప్రజాధనాన్ని ఆ డబ్బులు స్వాహా చేశాడు నాలుగు నెలల సమయంలోనే ఇంత డబ్బును కా చేసింది కాకుండా తిరుచానూరు చుట్టుపక్కల ఉన్నటువంటి భూమలను కూడా కబ్జా చేశాడని తెలిపారు.

# ఇంటి వద్దకే పెన్షన్....




మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం :1-7-2025 మంగళవారం ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామం మరియు బీసీ కాలనీ నందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వృద్ధులు వితంతువులు వికలాంగులు వారి ఇళ్ల వద్దకు వెళ్లి అందజేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంవత్సరానికి 34 వేల కోట్ల రూపాయలను పెన్షన్ల రూపంలో అందిస్తున్న ఏకైక సంక్షేమ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు అదేవిధంగా సమపాళ్లలో సంక్షేమాన్ని అభివృద్ధిని రాష్ట్రంలో అందజేస్తున్నటువంటి నాయకుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్ గ్రామ మాజీ సర్పంచ్ శివశంకర్ రెడ్డి పార్టీ నాయకులు శంకర్ రెడ్డి ధనంజయలు బత్తి రెడ్డి వెంకటేష్ గురవయ్య యాదవ్ వెయ్యి లింగాల రెడ్డి హరీష్ చిరంజీవులు జై రాంరెడ్డి తదితరులతో పాటు వీఆర్వో పంచాయతీ సెక్రెటరీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# 25 కిలోల బియ్యం అందజేత



సిద్దిపేట జిల్లా//అక్బర్ పేట్ భూంపల్లి:చిట్టాపూర్ గ్రామంలో సినియర్ జర్నలిస్ట్ సిద్ధిని బాలింగం, వల్ల నాన్న మరణించిన విషయం తెలుసుకొని వారికి 25 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో యమ్ ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు కాకి కొండలు మాదిగ అధికార ప్రతినిధి జీడిపల్లి రాజశేఖర్ కార్యదర్శి గడ్డం యాదగిరి సిద్ధిర నాగరాజు సీనియర్ నాయకులు లింగల గళ్ళ పరశు రాములు బండమీది మల్లయ్య కృప వారంఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# ప్రభుత్వాలు మారిన... .... పని తీరు మారలే!



మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి జిల్లా :సంగారెడ్డి జిల్లాలోని ఝరాసంఘం మండలంలో గల పలు గ్రామాలకు సరియైన రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు ఝరాసంఘం మండల కేంద్రం కావడంతో రకరకాల పనులనిమిత్తం ప్రజలు,రవాణా సౌకర్యం లేని కారణంగా ద్విచక్ర వాహన లపై ఈ రోడ్ల గుండానే ప్రయాణం చేయాలి, వర్షం పడితే బురదమయం లేదంటే దుమ్ము ధూళి తో శ్వాస పీల్చుకోవడం వలన శ్వాసకోస సంబంధిత వ్యాధులు రావడం లాంటివి జరుగుతున్నాయ్. మండలంలో గల దాదాపు అన్ని తండాలతో పాటు,కక్కార్వాడ, సిద్దాపూర్, మెదపల్లి,బోపనపల్లి, ప్యాలవరం, బిడేకన్నా, చీలపల్లి గ్రామాలకు రోడ్ల పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. ఈ రోడ్ల గూండ నే గ్రామాలకు వెల్లి ఓట్లు అడిగే ప్రజా ప్రతినిధులు మళ్ళి అటు వైపే తొంగి చూసే సాహసం చేయరు. ఈ రోడ్లగుండానే తండా నుండి ఆసుపత్రి కి బయలుదేరిన ఒక మహిళా దారిలోనే ప్రసవించినప్పుడు వివిధ పత్రికలలో వార్త గా ప్రచురితమైన కూడా అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ ఇప్పటివరకు స్పందించిన దాఖలా లేదు. కాబట్టి సామాన్యమానవుడు కోరుకునే కనీస అవసరాలు తీరిస్తే చాలని మనప్రజాప్రతినిధి తరపున ప్రభుత్వానికి ప్రజల వేడుకోలు.

# మొదలైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు



నంగునూరు మండలం జులై 01 (ప్రజా ప్రతినిధి) :ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మంగళవారం నంగునూర్ గ్రామంలో దేవులపల్లి తిరుమల ప్రవీణ్ ఇంటికి ముగ్గు పోసి ప్రారంభించిడం జరిగింది వారు మాట్లాడుతూ గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు సొంత స్థలాలు ఉన్న వారికి బీఆర్ఎస్ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద ఇల్లు నిర్మించుకునేందుకు 3 లక్షలు ఇస్తామని ప్రకటిం చింది. కానీ లబ్ధిదారుల ఎంపికలో జాప్యం జరగడంతో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రాగా, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకు వచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా లబ్ధిదారులు నిర్మించుకున్నారు. అదే తరహాలో ప్రభుత్వం ఇళ్ల పథకాన్ని తీసుకరావడంతో పేద, మధ్య తరగతి కుటుంబాల్లో ఆశలు చిగురించాయి. ఇట్టి కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఎంపిడిఓ లక్ష్మప్ప గ్రామ కార్యదర్శి చంద్రకళ ఏఈ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# మంత్రి ఉత్తమ్ సహకారంతో

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:మంత్రి ఉత్తమ్ సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకి అందజేసిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావు, ఉపాధ్యక్షులు, కోడి ఉపేందర్ యాదవ్ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ రెండో వార్డ్ మల్లన్న నగర్'కు చెందిన జక్కుల నవ్య, షైక్ హుస్సేన్ బీ కి కొన్ని నెలల క్రితం అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చేరగా వారికి మన ప్రియతమ నేత మంత్రి వర్యులు కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన సీఎంఆర్ చెక్కులను లబ్ధిదారులకి అందజేయడం జరిగినది



# వానొచ్చెనంటే వరదొస్తది!

## ....వరదొచ్చనంటే అలుగోస్తది






మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి జిల్లా: ఝరాసంఘం మండలంలో గల ప్యారవరం గ్రామలో, కొంచెం వర్షం పడితే చాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది ఎంతో కాలంగా ఎన్ని ప్రభత్వాలు మారిన కూడా వంతెనమంజూరు కాలేదు, గతంలో గ్రామ పెద్దలు ఎందరినో కలిసి వంతెన నిర్మాణం కొరకు ప్రయత్నాలు చేసిన ఫలితం లేకపోలేదు వాగు మితిమీరి పొంగిపోర్లినప్పుడు అధికారులు సందర్శించి పోవడం లాంటివి జరిగేవి తప్ప ఎలాంటి ఫలితం ఉండేది కాదు , కానీ ఈ సారి వచ్చిన ప్రభుత్వం వెంటనే నవంబర్ 2024 లో కనులపండుగా గా నిర్మాణనికి శిలాఫలకం వేశారు. వంతెన మంజూరు అవ్వగానే సంతోషించిన గ్రామ ప్రజలకు ఇంకా అది అందని ద్రాక్ష గానే మిగిలింది, మంచికి కానీ, చెడుకు కానీ దగ్గర్లో ఉండే మండల కేంద్రానికి ఇదొక్కటే దారి కావడంతో వాగు పొంగిందంటే తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సొస్తుంది.ఒక వేళ వెళ్లాలంటే జహీరాబాద్ మీదుగా దాదాపు 40 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సొస్తుంది. శిలాఫలకం తో నిర్మాణానికి పునాది వేసి 7నెలలు గడిచిన నిర్మాణ పనులు ప్రారంభిచలేదు,కాబట్టి వెంటనే పంచాయతీ రాజ్ శాఖ వారు జోక్యం చేసుకొని వెంటనే పనులు ప్రారంభించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి అని ఆ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

# మొహరం వేడుకలకు విద్యుత్ సామాగ్రి అందించిన చక్రధర్ గౌడ్



నంగునూరు, జూలై 1 (ప్రజా ప్రతినిధి) :నంగునూరు గ్రామంలో మొహరం వేడుకలకు అవసరమైన విద్యుత్ సామాగ్రి కొనుగోలుకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ గాదగోని చక్రధర్ గౌడ్ ఆర్థిక సహాయం చేశారు. మొహరం వేడుకలకు గాను అవసరమైన విద్యుదీకరణ (ఎల్ ఈ డీ విద్యుత్ దీపాలు, రంగుల విద్యుత్ దీపాలకు అవసరమైన విద్యుత్ సామాగ్రి) సామాగ్రి కావాలని మొహరం కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి స్పందించిన కాంగ్రెస్ నాయకుడు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ గాదగోని చక్రధర్ గౌడ్ వెంటనే నంగునూరు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్ ద్వారా అవసరమైన సామాగ్రి అందించారు. మొహరం పండుగ ఘనంగా జరపాలని, ఏమైనా అవసరం అయితే ఫోన్ చేయాలని చక్రధర గౌడ్ వారికి సూచించారు. మొహర్రం కమిటీ సభ్యులు చక్రధర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అబ్దుల్ కోల యాదగిరి మహేశ్ అనరాజు అప్పిస నర్సిములు పల్లపు శేఖర్ యాట సాయిబాబు అనరాజు మహేశ్ గౌరబోయిన భాస్కర్, కోల సాయిరాం నర్సింహా రెడ్డి, మెతుకు రాజిరెడ్డి అనరాజు తరుణ్ సోప్పరి సంజీవ్ పల్లపు భాను తదితరులు పాల్గొన్నారు

# పవర్ ప్రాజెక్టులో జారిపడి యువకుడు మృతి



మనప్రజాప్రతినిధి//నరార్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా.మఠంపల్లి మండలం యాతవాకిళ్ల గ్రామ సమీపంలో వేములూరు వాగుపై నిర్మించిన ఎన్టీఎల్ పవర్ ప్రాజెక్ట్ లో సోమవారం ఒక యువకుడు ప్రమాదవశాత్తు జారిపడి మరణించాడు. వివరాల్లోకి వెళితే...కాంట్రాక్ట్ పద్ధతిలో పవర్ ప్రాజెక్టులో పనిచేస్తున్న నేరేడుచర్ల మండలం పీర్ల గూడెం గ్రామానికి చెందిన షేక్ ఉస్మాన్ (35) పవర్ ప్రాజెక్ట్ గేట్లు మరమ్మత్తు చేస్తుండగా నీటిలో పడి మృతి చెందినట్లు తెలిసింది. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

మన ప్రజాప్రతినిధి దినపత్రిక
బుధవారం జూలై 2 2025


# ఆకస్మిక తనిఖీ కలెక్టర్



మనప్రజాప్రతినిధి //యాదాద్రి భువనగిరి జిల్లా: యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో బిసి గురుకుల బాలికల హాస్టల్ ని ఆకస్మిక తనిఖీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు. హాస్టల్ లో కిచెన్ ను పరిశీలించారు.నూతన మెనూ ప్రకారం వండిన ఆహారాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థినీ విద్యార్థులకు పెట్టాలన్నారు.హాస్టల్ గదులు వర్షం వచ్చినపుడు కురుస్తున్నాయి అని చెప్పడంతో వెంటనే మరమత్తులు చేయిస్తా అని చెప్పడం జరిగింది.హాస్టల్ వచ్చేవారికి రోడ్డు సరిగా లేకపోవడంతో రోడ్డు వేయించాలని విద్యార్థులు కోరడంతో వెంటనే స్థానిక ఎంపీడీఓ తో మాట్లాడి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు.10 వ తరగతి విద్యార్థులు అందరు కూడా ఇప్పటి నుండే బాగా చదువుకోవాలని వార్షిక పరీక్షల్లో. అత్యధిక మార్కులు సాధించిన వారికి సైకిల్ లను బహుమతి గా అందజేస్తానని అని అన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ
## 38వ వార్డు ఇంచార్జ్ బైరి ప్రవీణ్ కుమార్



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట: తేదీ 01 జులై 2025 మంగళవారం రోజున స్థానిక సిద్దిపేట 38వ వార్డులో ఇందిరమ్మ ఇంటి లబ్దిదారుగా ఎంపికైన గాదగోని జయ గారు ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులుగా ఎంపిక కాగా వారికి గౌరవ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారి చేతుల మీదుగా మంజూరు పత్రాలు అందించిన సందర్భంగా ఈరోజు అట్టి ఇల్లు నిర్మాణం పనులు మొదలు పెడుతూ భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది మరియు నిర్మాణానికి తొలిమెట్టు అయిన ముగ్గు పోయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి లబ్ధిధారైన గాధగోని జయ గారు సిద్దిపేట స్థానిక కాంగ్రెస్ నాయకులు బైరి ప్రవీణ్ కుమార్, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ , 17 వార్డు ఇంచార్జీ, వెంకటేశ్వర గుడి డైరెక్టర్ బైరి నాగమణి మరియు మార్క సతీష్ గారలను ఆహ్వానించగా వారి ఆధ్వర్యంలో లబ్ధిదారుకు శుభాకాంక్షలు తెలిపి కొబ్బరికాయ కొట్టిన స్థానిక 38వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బైరి ప్రవీణ్ కుమార్ భూమి పూజ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో 38వ వార్డ్ మున్సిపల్ అధికారి, 2వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు 38వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిటీ ఎన్నిక



## ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ కొత్తపల్లి రవి

(గరిడేపల్లి జూలై 01 మనప్రజాప్రతినిధి న్యూస్ ) :మాన్యశ్రీ ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాలనుసారం ఎం.ఆర్.పి.ఎస్ ఆవిర్భావ దినోత్సవం అయిన జూలై 7 ఎం.ఆర్.పి.ఎస్ 31వ వసంతం లోపు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లా, మండల,ప్రతి గ్రామ కమిటీల ఏర్పాటు చేసి, గద్దెలను (దిమ్మె )ఏర్పాటు మరియు జాతి



రాజ్యాధికారం వైపు పోరాడే కొరకై అడుగులు వేయాలని పిలుపునివ్వడం జరిగింది.అట్టి కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో రామచంద్రపురం గ్రామ కమిటీని సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ గారి సూచనలతో, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మరియు గరిడేపల్లి మండల ఇంచార్జ్ చింత వినయ్ బాబు మాదిగ గారి సూచనలతో, ఎం.ఆర్.పి.ఎస్ సీనియర్ నాయకులు కుర్రి వెంకన్న మాదిగ గారు,కొత్తపల్లి రవి మాదిగ గారి ఇన్చార్జిల బాధ్యతలతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. రామచంద్రపురం గ్రామ ఎం.ఆర్.పి.ఎస్ నూతన కమిటీ అధ్యక్షునిగా పోలే ప్రేమ్ మాదిగ ను ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా మే దర రాంబాబు, పోలే శ్రీకాంత్ , ప్రధాన కార్యదర్శిగా చిన్నపంగ నగేష్, బరిగెల వీరబాబు,సహాయ కార్యదర్శి మాతంగి అంజిబాబు, కోశాధికారి చిన్నపంగ సుధాకర్దబిక్షం , సోషల్ మీడియా పోలే పవన్, కోఆర్డినేటర్ మేదరి రామకృష్ణ,పోలే రామకృష్ణ , గౌరవ అధ్యక్షులుగా చిన్నపంగా సైదులు, పోలే కాంతయ్య, గౌరవ సలహాదారులుగా పోలే కృష్ణ, పోలే వెంకటేశ్వర్లు (ఛైర్మన్), పోలే శ్రీను,పోలే వెంకన్నలను ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులుగా చిన్నపగు నగేష్,పల్లెపంగు వెంకటేష్, బరిగల సైదులు, పోలే శ్రీహరి,పోలే పవన్ తేజ్, బచ్చలకూరి రామకృష్ణ, కమిటీ సభ్యులుగా ఉన్నారు. ఇట్టి కార్యక్రమంలో గరిడేపల్లి గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు పిట్ట వెంకటేష్, ఆలంపల్లిశేఖర్, కొత్తపల్లి పవన్ పాల్గొన్నారు, మరియు కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మేధావులు,యువకులు, మహిళలు,విద్యార్థులు మొదలైన వారు పాల్గొన్నారు.

# విద్యార్థులకు హాస్టల్ జీవితం మర్చిపోలేనిదని
## జిల్లా కలెక్టర్

**-విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఆధునిక సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలతోనే సాధ్యం.**

**-వసతి గృహాలు పరిశుభ్రంగా ఉండాలి.**

**-విద్యార్థుల సామర్థ్యాలు పరీక్షించిన కలెక్టర్.**

**-మండలం కేంద్రంలో షెడ్యూల్ కులాల, బీసీ బాలుర వసతి గృహాలను పరిశీలించిన కలెక్టర్.**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మనప్రజాప్రతినిధి,మెదక్//టేక్మాల్ జులై 01: క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మంగళవారం మెదక్ టేక్మాల్ మండలం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వసతిగృహాన్ని బీసీ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. వంటగది, మరుగుదొడ్లను, విద్యార్థులు నిద్రించే రూమ్లను పరిశీలించిన అనంతరం స్టోర్ రూమ్ను తనిఖీ చేసి కోడి గుడ్ల బరువు ను పరిశీలించారు. అదేవిధంగా పల్లీల నాణ్యత, ఆయిల్ ప్యాకెట్ తయారి తేదీలను పరిశీలిస్తూ, వస్తువులను



దిగుమతి చేసుకున్నప్పుడు పరిశీలించి తీసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ముందుగా విద్యార్థులు తృప్తిగా భోజనం చేయాలంటే మెనూ పగడ్బందీగా అమలు చేయాలన్నారు .విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం నాణ్యమైన భోజనానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే చదువుపై మరింత శ్రద్ధ పెరుగుతుంది. చెప్పారు.విద్యార్థులతో మాట్లాడే మెనూపై వారి ఇష్ట ఇష్టాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల సామర్థ్యాలు పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ గృహాన్ని పరిశీలించారు. తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి రెవిన్యూ సదస్సులు నిర్వహించి తీసుకున్న దరఖాస్తుల ఆన్లైన్ మాడ్యూల్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తులసి రామ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎల్లారెడ్డిపేటలో ఘనంగా వైద్యుల దినోత్సవం



మనప్రజాప్రతినిధి//ఎల్లారెడ్డిపేట :సామాజిక ఆరోగ్య కేంద్రం ,రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం లో ఘనముగా వైద్యుల దినోత్సవంసామాజిక ఆరోగ్య కేంద్రం , ఎల్లారెడ్డిపేట లో ఈరోజు 01/07/2025 న లయన్స్ క్లబ్ అసోసియేషన్ తరుపున డాక్టర్ గారిని సన్మానించడం జరిగింది. అలాగే సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కూడా వైద్యులను డా. అజయ్ కుమార్, డీడీఓ, డా. ఇ.బాబు ఎం. డి (జనరల్ మెడిసిన్) , డా. ఓంకార్ , డా. ప్రదీప్ కుమార్ , డా. రఘు లను సన్మానించి వారు అందించే వైద్య సేవ లను అభినందించి శాలువా లతో సత్కరించడం జరిగింది

# గ్రంథాలయ అధికారిపై చర్యలు తీసుకోండి

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం ఖమ్మం రూరల్ మండల పరిధిలో ఉండాల్సిన మండల గ్రంథాలయాన్ని గత పదిహేను సంవత్సరాల క్రితం నుండి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని రోటరీ నగర్ పార్కులో నిర్వహిస్తున్నారు. ఇక్కడ పనిచేసే గ్రంథాలయ ఉద్యోగి ఓ ప్రైవేటు వ్యక్తిని నియమించి విధులకు రాకుండా విధులు చక్కబెడుతున్నాడు. అతనిపై చర్యలు తీసుకోవాలంటూ, దీంతో పాటుగా ఈ గ్రంథాలయమును తక్షణమే రూరల్ మండలానికి మార్చాలంటూ, తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ళ సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ప్రజావాణిలో స్పందించిన జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ కు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. టిఎస్ఎస్ఏ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ళ సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు పంబ సూర్యనారాయణ, అభిలాష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

